# Edvenswa Enterprises Limited

*CIN: L62099TS1980PLC176617*

To **Date:07-08-2026**
**BSE Limited,**
**Department of Corporate Services,**
**First Floor, P.J. Towers,**
**Dalal Street, Fort,**
**Mumbai – 400001**

**BSE Security Code: 517170**

**Sub: Newspaper Publication under Regulation 47 of SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015.**

---

Dear Sir/Madam,

Pursuant to the Provisions of Regulation 47 of the Securities Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.Please find enclosed copy of newspaper advertisement of Un-audited Financial Results of the Company for the Quarter ended June30,2026. Kindly take the same on record.

This is for your information and Records.

**For Edvenswa Enterprises Limited**

HIMA BINDU DULIPALA
Digitally signed by HIMA BINDU DULIPALA
Date: 2026.08.07 18:14:45 +05'30'

**Hima Bindu Dulipala**
**Company Secretary and Compliance Officer**
**Mno-A35703**

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం:మంత్రి సీతక్క
- ముఖాముఖిలో 200కి పైగా వినతిపత్రాలు స్వీకరణ



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, తమకు అందిన వినతిపత్రాలపై బాధ్యతగా స్పందించి న్యాయం చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసమే తమ బలమని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రజల కష్టాలు, బాధలు, ఆశలు, ఆకాంక్షలు తెలుసుకోవాలంటే ప్రజల మధ్యకే వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్ముతుందని, అందుకే తాము ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నామని, అందుకు నిదర్శనం ముఖాముఖి కార్యక్రమమేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలుగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని, ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసంతోనే రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి తమ వినతులను అందజేస్తున్నారని చెప్పారు. ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖాముఖిలో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 200కి పైగా వినతిపత్రాలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇండ్లు, దేవాలయాల అభివృద్ధి, పెండింగ్ బిల్స్ మంజూరు, వక్ఫ్ భూముల పరిరక్షణ, భూ సమస్యలు, పింఛన్లు, రెవెన్యూ, అంగన్వాడి శాఖలకు సంబంధించిన వినతిపత్రాలు ఎక్కువగా వచ్చాయి. పలు అంశాలపై మహబూబాబాద్ , జిహెచ్ఎంసీ కమిషనర్, కలెక్టర్లు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తన శాఖలకు సంబంధించినఅంశాలపై వెంటనే స్పందించారు. సమస్యల స్వభావాన్ని తెలుసుకుంటూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పోలీసు నియామకాల్లో వయోపరిమితి పెంచాలని, గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షలతో నమోదు చేసిన పోలీసు కేసులను ఎత్తివేయాలని కోరుతూ ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. అటవీ శాఖ అధికారుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ హక్కులను పరిరక్షించాలని కోరుతూ పలువురు గిరిజనులు, అటవీ ప్రాంతాల ప్రజలు కూడా మంత్రి సీతక్కకు వినతిపత్రాలు అందజేశారు.

# గుజరాత్‌లో నకిలీ డీఏపీ సూత్రధారి జగ్గప్ప!

- సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా గుర్తించిన పోలీసులు
- రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగా నకిలీ డీఏపీ బస్తాలు విక్రయించిన కేసులో నిందితుడు



**వికారాబాద్‌జిల్లా, ఆంధ్రప్రభప్రతినిధి:** నకిలీ ఎరువు లు తయారీ, వేలాది బస్తాలు విక్రయించిన కేసులో నిందితుడు, సూత్రధారి జగ్గప్పగా పోలీ సులు గుర్తించారు. నల్గొండ, సూర్యాపేట,వికారా బాద్, నాగర్‌కర్నూల్‌తో పాటు అనేక జిల్లాల్లో నకిలీ డీఏపీ బస్తాలు పట్టుబ డిన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లాలో నకిలీ డీఏపీకి సంబంధించి మొత్తం నాలుగు కేసులు నమోద య్యాయి. మధ్య వర్తుల ద్వారా నకిలీ డీఏపీని పంపిణీ చేసింది అతనేనని పోలీసులు నిర్ధారించారు. దీంతో జగ్గప్ప కోసం గాలింపు చేపట్టారు.

### పెద్ద అంబర్‌పేట్‌లో తయారీ.. పంపిణీ కేంద్రం

హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట్‌లో మూతపడిన ఒక పరిశ్రమను అద్దెకు తీసుకొని నకిలీ డీఏపీ తయారీ, ప్యాకింగ్ ప్రారంభించారు. జిల్లాల వారీగా మధ్యవర్తుల సహాయంతో పెద్ద మొత్తంలో నకిలీ డీఏపీ బస్తాలను విక్రయించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలకు నకిలీ డీఏపీ బస్తాలను మే నుంచి పంపిణీ చేశారు. దాదాపు మూడు నెలల పాటు వేల బస్తాల నకిలీ డీఏపీని రైతులకు విక్రయించారు. నకిలీ డీఏపీ బస్తాల మార్కెట్‌లో ఉన్న ధరలకు విక్రయించడంతో ఎవరికీ పెద్దగా అనుమానం రాలేదు. డీఏపీ బస్తా వాస్తవ ధర రూ.1,350ఉండగాబ్లాక్‌మార్కెట్‌లో రూ.1,800 నుంచి రూ.2 వేలకు ఎరువుల వ్యాపా రులు విక్రయిస్తు న్నారు. జగ్గప్ప కూడా నకిలీ డీఏపీ ని రూ.1,700 నుంచి రూ.1,800 లకు విక్రయిం చారు. జిల్లాలోని పూడూరు, పరిగి, యాలాల, తాం డూరు, బంటారం మండ లాల్లో పెద్ద మొత్తంలో నకిలీ డీఏపీ పట్టుబడింది. ఆయా మండలాల్లో వ్యవసాయ శాఖ అధి కారు లు ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసులను కూడా నమోదు చేశారు. ఈ కేసులలో పూడూరు మండలం చెన్ గోముల్ పోలీసులు కొంతపురోగతి సాధించారు. గ్రామాలకు వెళ్లి నకిలీ డీఏపీని రైతులకు విక్రయించిన మధ్య వర్తులు ఇద్దరిని చెన్‌గోముల్ పోలీసులు అరెస్ట్ చేశారు.మధ్యవర్తులు అందజేసిన సమా చారం ప్రకా రం హైదరా బాద్(పెద్దఅంబర్‌పేట్) నుంచి నకిలీ డీఏపీ బస్తాలను గ్రామాలకు తీసుకువచ్చి విక్ర యించినట్లు పోలీసులు గుర్తించారు. ఈమధ్య వర్తులకు హైదరాబాద్‌లో జగదీష్ అలియాస్ జగ్గప్ప నకిలీ డీఏపీ బస్తాలను విక్ర యించినట్లు తేల్చారు.

### పోలీసుల చేతికి కాల్‌డేటా

నకిలీ డీఏపీని విక్రయించిన జగ్గప్ప కోసం వివిధ జిల్లాల పోలీసులు గాలింపు ప్రారంభించారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా గతనెల చివరి వారం నుంచి గుజరా త్ రాష్ట్రంలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. చివరిగా గత నెల 31న జగ్గప్ప గుజరాత్ లోనే తన సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల కాలంలో జగ్గప్ప ఎక్కువగా ఎవరితో మాట్లాడారు అనే సమాచారాన్ని కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# డీసీసీల ఏర్పాటు వేగవంతం

- ఈ నెల 15వరకే గడువు
- టార్గెట్‌పై దృష్టి సారించిన ఇన్‌చార్జ్ మంత్రులు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:**ఈ నెల 15 లోగా జిల్లా కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశించడంతో కమిటీల ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాల్లో మకాం వేసి కమిటీలపై కసరత్తు చేస్తున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గం, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లతో సంప్రదింపులు జరుపుతున్నారు. టీపీసీసీ విధించిన గడువులోగా కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసేందుకు డీసీసీ అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటున్నారు. డీసీసీ అధ్యక్షుల నియామకాలు పూర్తయి నెలలు కావస్తున్నా పూర్తి స్థాయిలో జిల్లా, నియోజకవర్గం, మండల కమిటీలు పూర్తి కాలేదు. కమిటీల ఏర్పాటు పూర్తి కాని మండలాలు, నియోజకవర్గాల్లో వెంటనే కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని టీపీసీసీ ఆదేశించింది. ఈ మేరకు కమిటీల కూర్పు జరుగుతోంది. రాష్ట్రంలో పార్టీని క్షేత్ర స్థాయిలో తిరుగులేని శక్తిగా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్న ఆ పార్టీ గతంలో ఏన్నడూలేని విధంగా కింది స్థాయి కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించింది. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం అయితే, తిరుగుండదని అందుకే విపక్షాల కంటే ముందే కమిటీల ఏర్పాటుపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలోని 35 జిల్లాల్లో జిల్లా స్థాయి కమిటీలను ఇది వరకే వేసింది. టీపీసీసీ తాజాగా మండలం, పట్టణం, డివిజన్ కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించింది. ఏఐసీసీ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు వేయాలని, సామాజిక న్యాయం పాటించాలని కమిటీల ఏర్పాటు ప్రక్రియ సాగుతోంది. రాష్ట్రంలోని 33 జిల్లాలోని 621 మండలాల్లో కమిటీలు వేసే ప్రక్రియ వేగవంతమైంది.

# ఇకపై డయల్ 112



(మొదటిపేజీ తరువాయి)

సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్ సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యా నించారు. ఇకపై ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబు లెన్స్ సేవలు, టీజీఐసీసీసీ(కమాండ్ కంట్రోల్ సెంటర్) నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామ ర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్ల డించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్డ్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయో గిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతు న్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు.

### టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం..

యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానిం చారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ - ఇలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ బీ లోని రెండు అంతస్తులను కేవలం డయల్ 112 కోసమే కేటాయించినట్లు తెలిపారు. 2013లో జీవీకే సహకారంతో ప్రారంభమైన డయల్ 100 ప్రయాణం నుంచి నేడు దేశం కోరుకుంటున్న సింగిల్ ఎమర్జెన్సీ నంబర్ కాన్సెప్ట్ వరకు తెలంగాణ పోలీస్ శాఖ ఎంతో అభివృద్ధి చెందింది. ప్రస్తుతం ఇది అత్యాధునిక 3.0 వెర్షన్‌గా రూపాంతరం చెందుతోందన్నారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ డ్రోన్ సిస్టమ్‌లను రంగంలోకి దించు తున్నట్లు డీజీపీ తెలిపారు. డయల్ 112 కు కాల్ రాగానే కాలర్



కచ్చితమైన లొకేషన్‌ను ట్రేస్ చేయడానికి అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ వాడుతున్నారని వెల్లడిం చారు.. అంతేకాదు, త్వరలోనే డ్రోన్ బేస్డ్ టెక్నికల్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టి, ప్రత్యే కంగా డ్రోన్ టీమ్స్‌ను కూడా ఏర్పాటు చేయ బోతున్నా మన్నారు. బేసి క్ పోలీసింగ్‌తో పా టు టెక్నాలజీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు యువ ఐపీ ఎస్ అధికారులను, టెక్నాలజీ నిపుణులను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామని డీజీపీ వెల్లడించారు.

# పది శాతం అధిక విస్తీర్ణంలో పంటలు

- గత ఏడాదితో పోలిస్తే పెరిగిన సాగు విస్తీర్ణం
- వ్యవసాయ విశ్వవిద్యాలయం నివేదికలో వెల్లడి

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:**గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 10శాతం అధిక విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయని తెలంగాణ వ్యవసాయ విశ్వవిదాలయం తేల్చింది. ఈ మేరకు యూనివర్సిటీలో గత ఏడాది స్థాపించిన సెంట్రల్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ విభాగంలో రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ వ్యవస్థ సేకరించిన ఉపగ్రహ చాయా చిత్రాల విశ్లేషణ ద్వారా వచ్చిన తాజా పంటల విస్తీర్ణం వివరాలను వీసీ అల్దాస్ జానయ్య బుధవారం విడుదల చేశారు. ఈ ఏడాది ఎల్‌నినో వెంటాడుతున్న జూలై 29 వరకు తెలంగాణాలో సాధారణ పంటల విస్తీర్ణం సుమారు 98 లక్షల 13 వేల ఎకరాలు కాగా, అందులో సుమారు 33 లక్షల ఎకరాల విస్తీర్ణంలో (34 శాతం ) ఇప్పటికే రైతులు వివిధ పంటల విత్తనాలు నాటారని తెలిపారు.

గత ఏడాది ఇదే సమయం తో పోలిస్తే ఇది పది శాతం అధికమని పేర్కొన్నారు. అత్యధిక విస్తీర్ణంలో పంటలు విత్తిన జిల్లాల్లో యాదాద్రి భువనగిరి(57 శాతం), మేడ్చల్ మల్కాజ్ గిరి (54 శాతం ),జనగామ (51 శాతం) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయని వీసీ వివరించారు. అదేవిధంగా అతి తక్కువ విస్తీర్ణంలో విత్తనాలు నాటిన జిల్లాల్లో ఖమ్మం( 16.5 శాతం), వనపర్తి (17.3 శాతం), వరంగల్ (20.1 శాతం) చివరి మూడు స్థానాల్లో ఉన్నాయని వివరించారు. పంటల వారీగా వివరాలు పరిశీలిస్తే గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు విస్తీర్ణంలో సింహ భాగం ఆక్రమించాయని తెలిపారు.


**జె.ఎన్. ప్రభుత్వ పాలిటెక్నిక్**

రామంతాపూర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా

**హాస్టల్ & మెస్ నిర్వహణ టెండరు ప్రకటన**

టెండరు ప్రకటన నెం.జెఎన్‌జిపిటి/రామంతాపూర్/హాస్టల్స్/టెండర్/2026 తేది:05-08-2026

1 సెప్టెంబర్ 2026 నుండి 30 ఏప్రిల్ 2027 మరియు 1 జూన్ 2027 నుండి 30 ఏప్రిల్ 2028 కాలవ్యవధి కొరకు జెఎన్‌జిపిటి రామంతాపూర్, జిల్లా: మేడ్చల్-మల్కాజ్‌గిరి వద్ద హాస్టల్ మరియు మెస్ నడుపుటకు అనుభవం గల మరియు అర్హతగల క్యాటరింగ్ మరియు నిర్వహణ కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. **వివరాలు** - టెండర్ దరఖాస్తు ఫీజు: **రూ. 1,000/-**, టెండరు సమర్పించుటకు చివరి తేదీ: 21 ఆగస్టు 2026న సా॥ 4.00 గం॥ల వరకు, టెండరు తెరుచు తేదీ సమయం: 22 ఆగస్టు 2026న ఉ॥ 11.30 గం॥లకు, ప్రిన్సిపల్ వారి ఛాంబర్ జెఎన్‌జిపిటి, రామంతాపూర్‌లో. టెండరు డాక్యుమెంట్లను అన్ని పని రోజులలో ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు కార్యాలయ వేళలలో ప్రిన్సిపల్ జెఎన్‌జిపిటి రామంతాపూర్ యొక్క కార్యాలయం నుండి పొందవచ్చును. ఎలాంటి కారణం చూపకుండా ఏదేనీ లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- ప్రిన్సిపల్

DIPR Ro.No.7390-PP/CL/Advt/2026-27, Dt: 05.08.2026


# నేడు టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:**తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నేటి (గురు వారం) ఉదయం 10.30 గంటలకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో సామా జిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను నిర్వహించనున్నారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సుమారు 10 వేల మంది ప్రతినిధులు సామాజిక న్యాయం కోసం ఈ వేదికపై ప్రతిజ్ఞ చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రొ. జయశంకర్ ఆశయాల మేర కు భౌగోళిక తెలంగాణతో పాటు సామాజిక తెలంగాణను సాధించడమే లక్ష్యం గా కవిత ఈ సభలో భవిష్యత్ ఎజెండాను ప్రకటించను న్నట్లు వెల్లడించారు. తమ పార్టీ పదవుల్లో ఇప్పటికే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అత్య ధిక ప్రాధాన్యత ఇచ్చిన కవిత, అట్టడుగు వర్గాల రాజకీయ, ఆర్థిక ఎదుగుదల కోసం ఈ సభ ద్వారా శంఖారావం పూరించనున్నట్లు తెలిపారు. సామాజిక వైతాళికుల స్ఫూర్తి ప్రతిబింబించేలా సభా ప్రాంగణాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా పూలే, సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, కొమురం భీమ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి మహనీయుల చిత్రపటాలను స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మాజీ ఎమ్మెల్యే మళ్ల నివాసంలో ఈడీ సోదాలు

- హైదరాబాద్, విశాఖ, ఒడిశాలలో మెరుపు దాడులు
- కీలకపత్రాలు, ఆర్థిక లావాదేవీల పరిశీలన



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** విశాఖపట్నానికి చెందిన వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) బృందాలు విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించాయి. రూ.3,000 కోట్ల డిపాజిట్లు, రూ.10,000 కోట్లకు పైగా ఆస్తుల విలువ, బహుళ రాష్ట్రాల చిట్‌ఫండ్, మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో అధికారులు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీలను పరిశీలించారు. ఈడీ అధికారుల బృందాలు బృందాలుగా విడిపోయి హైదరాబాద్, విశాఖపట్నం, భువనేశ్వర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా విశాఖపట్నంలోని సీతమ్మధారలో ఉన్న మళ్ల విజయప్రసాద్ నివాసంతో పాటు ఇతర అనుబంధ ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో నిధుల ప్రవాహం, పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బు వినియోగం, ఆస్తుల వివరాలు, అనుబంధ సంస్థల ఆర్థిక లావాదేవీలపై అధికారులు పత్రాలు, డిజిటల్ రికార్డులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. సీబీఐ గతంలో నమోదు చేసిన కేసు ఆధారంగా కొనసాగుతున్న మనీలాండరింగ్‌కు అనుబంధంగానే విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. వెల్‌ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో చిట్‌ఫండ్ తరహా కార్యకలాపాలు నిర్వహించి భారీ మొత్తంలో డిపాజిట్లు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే వ్యవహారంపై ఒడిశా పోలీసుల ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ కూడా పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అనంతరం ఈ కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ ప్రారంభించింది. దర్యాప్తు సంస్థల అంచనా ప్రకారం, ఈ వ్యవహారంలో సుమారు రూ.3,000 కోట్ల మేర డిపాజిట్లు సేకరించినట్లు అనుమానాలు ఉన్నాయి. ఈ కేసుతో సంబంధం ఉన్న ఆస్తుల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.10,000 కోట్లకు పైగా ఉండొచ్చని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ లెక్కలు దర్యాప్తు సంస్థల అంచనాలేనని, తుది నిర్ధారణ విచారణ పూర్తయ్యాకే స్పష్టమవుతుందని తెలుస్తోంది. బీహార్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను కూడా ఈడీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 2009 నుంచి 2014 మధ్యకాలంలో వేలాది మంది పెట్టుబడిదారుల నుంచి డిపాజిట్లు సేకరించి మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వెల్‌ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ గతంలో కేసు నమోదు చేసింది. అనంతరం దర్యాప్తు విస్తరించడంతో పలు రాష్ట్రాల్లో సంస్థ కార్యకలాపాలపై విచారణ సాగింది. ఇదే కేసులో 2021లో మళ్ల విజయప్రసాద్‌ను అరెస్టు చేశారు. అనంతరం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ప్రస్తుతం అదే కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగానే ఈడీ తాజా సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.


**CEMANTIC INFRA-TECH LIMITED**

8-1-405/A/7, DREAM VALLEY, SHAIKPET, HYDERABAD - 500008.
CIN :L72200TG1998PLC030071, GSTIN:36AAACQ0601L1ZP
Ph : 040-23568990, 23568766
Website:www.cemanticinfra.com, E-Mail: info@cemanticinfra.com

30 జూన్, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (అంకెలు లక్షలలో)

| వివరములు | ముగిసిన త్రైమాసికం 30-06-2026 ఆడిట్ చేయనివి | ముగిసిన త్రైమాసికం 30-06-2025 ఆడిట్ చేయనివి | ముగిసిన సంవత్సరం 31-03-2026 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|
| కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 0.07 | 0.07 | 0.30 |
| కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయిందగిన మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు) | (9.30) | (11.17) | (37.18) |
| పన్నుకు ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయిందగిన మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత) | (9.30) | (11.17) | (37.18) |
| పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయిందగిన మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత) | (9.30) | (11.17) | (37.18) |
| మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది) | (9.30) | (11.17) | (37.18) |
| ఈక్విటీ వాటా మూలధనం | 2506.56 | 2506.56 | 2506.56 |
| రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన ఆస్తి అప్పుల పట్టీలో చూపిన విధంగా రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | 0.00 | 0.00 | (2276.50) |
| ప్రతి వాటా ఆర్జనలు (రూ. 10/- చొప్పున ) (కొనసాగుతున్న మరియు ఆపి వేయబడిన కార్యకలాపాల కొరకు) | | | |
| 1. బేసిక్ : | (0.04) | (0.04) | (0.14) |
| 2. డైల్యూటెడ్: | (0.04) | (0.04) | (0.14) |

**సూచనలు :**
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో దాఖలు చేయబడిన 30 జూన్, 2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. 30 జూన్, 2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా బిఎస్ఇ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.cemanticinfra.com) పై లభించును.

By order of the Board
For CEMANTIC INFRA-TECH LIMITED
Sd/-
G.SATYANARAYANA
Managing Director
DIN No.02051710

Place : Hyderabad
Date : 05-08-2026


# రంగనాథ్ సేవలను కొనసాగించాలి

*విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం*



**ఖమ్మం నగరం, ఆంధ్రప్రభ:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బదిలీ నేపథ్యంలో ఆయన సేవలను ప్రజా ప్రయోజ నాల దృష్ట్యా కొనసాగించే అంశంపై ప్రభుత్వం అన్ని చట్టప రమైన అవకాశాలను పరిశీలించాలని విశ్రాంత పోలీస్ అధికా రుల సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘం అధ్యక్షప్రధాన కార్య దర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు ఎస్వీ ప్రతాపరెడ్డి, లావుడియా రాములు నాయక్ (ఎక్స్ ఎమ్మెల్యే), బిళ్ళా అశోక్ కుమార్ విశ్రాంత ఆదనపు ఎస్పీ, ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు బుధవారం జరిగిన సమావేశం ఈమేరుకు తీర్మానం చేశారు. అనంతరం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తుల పరిరక్షణలో రంగనాథ్ నిబద్ధతతో, ధైర్యంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిజాయితీగా పనిచేసే అధికారులను ప్రోత్సహించి, వారి సేవలను వినియోగించు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద న్నారు. గౌరవ హైకోర్టు పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని, న్యాయస్థానం ఆదేశాలను ప్రశ్నించడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేస్తూ, రంగనాథ్ సేవలు ప్రజా ప్రయోజనాలకు అవసరమని, అప్పీల్‌తో సహా అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన మార్గాలను న్యాయ నిపుణుల సలహాతో పరిశీలించాలని సంఘం కోరింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూలం గా స్పందించి, తగిన నిర్ణయం తీసుకోవాలని విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది.

# రేవంత్ శాఖలోనే అవినీతి, ఫోర్జరీలు

*బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్*

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షించే శాఖల్లోనే అవినీతి, ఫోర్జరీలు రాజ్యమేలుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. జూనియర్ కాలేజీల అనుమతుల కోసం ఏకంగా హైడ్రా కమిషనర్ సంతకాన్నే ఫోర్జరీ చేయడం విస్మయానికి గురిచేస్తోందని బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. జూనియర్ కాలేజీల ఫైర్ ఎన్‌ఓసీ సర్టిఫికెట్ల కోసం హైడ్రా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అక్రమంగా అనుమతులు పొందారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన శాఖల్లో జరుగుతున్న ఫోర్జరీలను ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ ఫోర్జరీ వెనుక ఉన్న కాలేజీ యాజమాన్యాలు, సహకరించిన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నాటుసారాపై కొనసాగుతున్న దాడులు

*రికార్డు స్థాయిలో ఆరు వేల లీటర్ల సారా స్వాధీనం*



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారిన సారాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టి పెట్టి దాడులు నిర్వహిస్తున్నది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు రెండు నెలల నుంచి సారాపై ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది దాడులు చేస్తున్నారు. వరంగల్, నల్లగొండ, అదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలో సారా ఎక్కువగా తయారవుతుందని, విక్రయిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, కరీంనగర్ జిల్లాలో కూడా అక్కడక్కడ సారా తయారు చేస్తున్నారని సమాచారం మేరకు దాడులు ప్రారంభించారు. రెండు నెలలపాటు నిర్వహించిన దాడుల్లో రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో 6,074 లీటర్ల సారాను పట్టుకున్నారు. సారా తయారీకి వినియోగించే 30,329 కేజీల బెల్లాని పట్టుకున్నారు. సారా తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన 90,740 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఎక్సైజ్ శాఖ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్‌లు, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, జిల్లాల్లో ఉండే డీటీఎఫ్ టీమ్‌లతోపాటు ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది సీఐలు, ఎస్సైలు గత రెండు నెలలుగా దాడులు జరుపుతున్నారని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి తెలిపారు.


**Edvenswa Enterprises Limited**

CIN: L62099TS1980PLC176617
Registered Office : Q 3-A2, First Floor, Cyber Towers, Hitec City, Madhapur, Shaikpet, Hyderabad-500081, Telangana, India.
Email-id : ir@edvenswaenterprises.com, website : www.edvenswa.com

30/06/2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ. లక్షల్లో) ఇపిఎస్ మినహా

| క్ర. సం. | వివరములు | స్టాండ్ అలోన్ ముగిసిన త్రైమాసికం 30-06-2026 ఆడిట్ చేయనివి | స్టాండ్ అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-2026 ఆడిట్ చేసినవి | స్టాండ్ అలోన్ ముగిసిన సంవత్సరం 30-06-2025 ఆడిట్ చేయనివి | స్టాండ్ అలోన్ ముగిసిన సంవత్సరం 31-03-2026 ఆడిట్ చేసినవి | కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30-06-2026 ఆడిట్ చేయనివి | కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-2026 ఆడిట్ చేసినవి | కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 30-06-2025 ఆడిట్ చేయనివి | కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31-03-2026 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 132.59 | 61.13 | 178.88 | 331.79 | 3649.17 | 3269.43 | 4056.20 | 13398.86 |
| 2. | నికర లాభం / నష్టం కాలానికి పన్నుకు ముందు | 21.97 | 43.26 | 20.75 | 83.58 | 50.87 | -193.92 | 332.95 | 554.47 |
| 3. | నికర లాభం / నష్టం కాలానికి పన్ను తరువాత | 16.47 | 34.02 | 20.84 | 59.35 | 45.42 | 42.17 | 439.56 | 831.52 |
| 4. | మొత్తం సమగ్ర ఆదాయం | 16.47 | 29.27 | 20.84 | 54.60 | 41.92 | 355.39 | 439.33 | 1366.91 |
| 5. | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/-) | 2921.60 | 2921.60 | 2921.60 | 2921.60 | 2921.60 | 2921.60 | 2921.60 | 2921.60 |
| 6. | ప్రతి వాటా ఆర్జనలు (రూ. 10/- చొప్పన) | | | | | | | | |
| | 1) బేసిక్ | 0.06 | 0.12 | 0.07 | 0.20 | 0.16 | 0.14 | 1.50 | 2.85 |
| | 2) డైల్యూటెడ్ | 0.06 | 0.12 | 0.07 | 0.20 | 0.16 | 0.14 | 1.50 | 2.85 |

**గమనిక :**
ఎ. సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌తో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్లు అనగా www.bseindia.com పై లభిస్తాయి.

Date : 04-08-2026
Place : Hyderabad

For Edvenswa Enterprises Limited
On behalf of Board of Directors
Sreenivasa Sreekanth Uppuluri
Chairman and Managing Director
DIN : 01275332

